రామనాథం అనుకున్నంత పనీ అయింది. వాన తుప్పర ఆరంభమయింది. మెరుపు కొరడాలు ఆకాశాన్ని ఎడాపెడా ఝుళిపిస్తున్నాయి. ఈ తుప్పర ఇంతటితో ఆగకుండా పెద్దదై ముత్తేసే సూచనలు కనబడుతున్నాయి. నర్సమ్మ మంచంమీద లేచి, కూర్చుంది.

ఇప్పుడేం చెయ్యాలన్నట్టుగా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు తండ్రీ కూతురు.

అనుకోని విధంగా తుప్పర కొంత తగ్గినట్టుగా ఆకాశం తెరపి యిస్తున్నట్టు భ్రాంతి కలిగి మరి నడుం వాల్చారు.

చిన్న కూతురు ఇందిరమ్మ, అల్లుడూ ఉన్న గదిలోంచి ఇంకా వెలుగుతున్న దీపం వెల్తురు తలుపు సందులోంచి చారగా ఆయన పడుకున్న మంచానికి అడ్డంగా పడుతూంది.

ఆరుబయట కదలకుండా మెదలకుండా, ఊపిరి గట్టిగానైనా విడవకుండా చీకట్లోకి, మెరుపుల్తో చీలికలవుతున్న ఆకాశాన్ని చూస్తూ ఏవేవో జ్ఞాపకాలు తెచ్చుకొంటూ అవస్థపడుతూన్న తండ్రిని కూతుర్ని మళ్లీ లేపి కూర్చోబెట్టింది వాన.

బండరాళ్లపైన చక్రాలు దొర్లుతున్నట్టుగా దడదడ మంటూంది ఆకాశం!

కుక్కిమంచంలో కూర్చున్న రామనాథం "అమ్మాయి! ఇక లాభంలేదే" అన్నాడు ఉండబట్టలేక.

మంచాలు పంచలోకి లాగింది నర్సమ్మ తండ్రి సహాయంతో.

ఎదురింటి మేడ గదిలో వెల్తురు చారిక పంచె ముందు భాగంలో పడుతోంది. మంచాన్ని మరింత లోపలికి అంటే వెలుతురులోంచి చీకట్లోకి లాక్కున్నాడు రామనాథం.

నర్సమ్మ ఓమారు ఎదురింటి మేడమీదకు చూసింది.

ఆ పంచలోకి వాన రాదనే నిశ్చింత ఆ ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేదు. పైగా ఇంకా పెద్దదవుతుందేమోననే భయం!

ఈ కూతుర్ని, నర్సమ్మను చూస్తేనే కడుపు తరుక్కుపోతుంది రామనాథానికి. పిల్లా పాపాతో తన కాపరం తను చేసుకొంటూ 'రా తల్లీ' అంటేగాని నాలుగురోజులైనా నట్టింట ఉండటానికి రాని పిల్ల పసుపూ కుంకుమా పోయి, ఏమీలేకుండా అన్నీ పోయి, తనూ లేనిదానిలో లెఖ్ఖయి సంసారాన్ని ఉసూరుమంటూ ఈడుస్తున్న రామనాథం పంచని చేరిన నర్సమ్మ గుండెలమీద కుంపటయిపోయింది తండ్రి ప్రాణానికి. ఆపిల్లని చూస్తేనే కడుపు దేవినట్టుగా, తల తిరిగినట్టుగా, తిన్నదంతా నీరయిపోతున్నట్టుగా, గుండెలు చెరువైపోతున్నట్టుగా, తాను కరిగిపోతున్నట్టుగా కుంచించుకుపోతాడతను.

రెండోకూతురు ఇందిరమ్మ పెళ్లి ఈ మధ్యనే అయింది.

పెళ్లయి కాపరానికి వెళ్లింతర్వాత నోములకని నెల్లాళ్లుండిపోవడానికి మొదటిసారిగా వచ్చింది.

వచ్చి నాలుగురోజులయిందో లేదో పిలవక



వనస్పతి

...భారతదేశములో ఆహార శుద్ధతకు ప్రమాణముగా ఉంటోంది!

వనస్పతి ఎంతో శుద్ధమైన ఆహారము కనుక భారతదేశములో లక్షలాది మంది జనులు దానిని ప్రతి రోజూ వాడతారు. ప్రజల ఆరోగ్యమును కాపాడుటకు ప్రభుత్వము మరియు వనస్పతి తయారీదారులు వనస్పతిని అత్యంత శుద్ధమైనదిగా లభించేలా చూచుటకు కఠినమైన పద్ధతులను నియమించేరు. ఆ పద్ధతులకు సరిగా సరిపోయేలా మాత్రమే వనస్పతి తయారుచేయబడుతోంది. అది శుద్ధమైన, ఎంతో శ్రేష్ఠమైన శాక జిడ్డు పదార్థముగా ఉండేలా నిశ్చయపరచుటకు తయారులో ప్రతి దశలోను అది పరీక్షింపబడుతోంది!

శ్రేష్ఠమైన శాక నూనెలను శుద్ధీకరించి, చెడు వాసనను తీసివేసి, హైడ్రొజెనేట్ చేసి మరియు విటమినులు చేర్చి తయారు చేయబడినదే వనస్పతి. దాని ప్రతి గ్రాము 25 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'ఎ' మరియు 2 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'డి'తో పుష్టికరముగా చేయబడినది. కనుక వనస్పతి శ్రేష్ఠమైన నెయ్యి కొన్ని జిడ్డుపదార్థము అంత పోషకవంతమైనదే మరియు మామూలు జిడ్డుపదార్థముల కంటె ఎక్కువ పోషకవంతమైనదిను. అంతేకాకుండా, దాని శుద్ధత మరియు ఆహార విలువ పాడవకుండా ఉండేలా అది ఆరోగ్యరక్షక పద్ధతులలో డబ్బాలలో ప్యాకు చేయబడి సీలు చేయబడుతోంది. ఈ విధముగా ఒక వంటకు వాడే జిడ్డుపదార్థము యివ్వాలని మనము కోరే శుద్ధత, నాణ్యత, పోషణలే కాకుండా రుచికరమైన వంట, పొదుపు మరియు వాడుకలో సౌకర్యమును కూడ వనస్పతి ఇస్తోంది!

పై సౌకర్యములన్నిటిని కలుగచేస్తోంది కనుక వనస్పతి మన దేశములో లక్షలాది కుటుంబములలో అన్నివిధములైన వంటకు వాడే సాధనగా ఉపయోగింపబడుతోంది! నిజానికి గత 30 ఏళ్ళలో చూస్తే వనస్పతి యొక్క వాడకము 30,000 టన్నుల నుండి 3,38,000 టన్నులకు పైగా వరకు ఎక్కువ అయింది!

వ్యవసాయిక, వైజ్ఞానిక మరియు పారిశ్రామిక శాఖల కృషి ఫలితముగా తయారగు వనస్పతి మన దేశములో...మీ యింట్లో... వంటకు వాడుటకు దివ్యమైన జిడ్డు పదార్థముగా ఉంటుంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

ఇంకా వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యానుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,
ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్,
బొంబాయి-1

JWT-VMA-4282 TE

చీకట్లో చినుకులు

పోయినా అల్లుడు రానేవచ్చాడు..

వచ్చినవాడు నాలుగు రోజులయినా ఉండడు.

కాని ఉన్న పది రోజుల్లోను నాలుగు రోజుల కొకసారి వచ్చి ఓరోజు ఉండిపోతుంటాడు.

అతనువచ్చాడూ అంటే వానయినా వరదయినా నర్సమ్మకు, రామనాధానికి ఆరుబయట పక్కలు తప్పవు.

ఉన్నది ఒక్క గది. తడిక అడ్డంపెట్టి గదిని రెండు భాగాలు చేశారు. తడికి అవతలభాగంలో నర్సమ్మ వంటచేస్తూంటుంది. ఆ కాస్త జాగాలోను వంటగదిలో ఉండాల్సిన వస్తువులన్నీ ఉంచటానికి చోటులేక కొన్ని తడికి ఇవతలిభాగంలోనూ సర్దుకున్నారు. అక్కడే రామనాధం కాగితాలు రాసుకుందుకు, ఎవరైనా వస్తే మర్యాద చెయ్యటానికి ఒక కుర్చీ, ఓ టేబిలూ ఉన్నాయి. రాత్రిపూట వాల్చుకుని పగటిపూట గోడకి చేర్చే మంచం, నర్సమ్మ బట్టలపెట్టె, రామనాధం బట్టలపెట్టె, భార్య బ్రతికి ఉన్నన్నాళ్ళూ వాడుకున్న పెట్టె, పాతబట్టల మూట, ఒకపక్క బియ్యండబ్బా, ఓమూల చెప్పుల జోళ్ళు, గోడకి వేలాడే బట్టలు, పైన గోడవారగా రేకుల చిల్లులోంచి వాన కురిసి ఇల్లంతా చిందర వందర కాకుండా దారికడ్డంగా చిన్న బింది. తీసిన అడుగు మరోకచోట వెయ్యాలి అంటే ఎంతో మెలుకువగా వెయ్యాల్సిన ఇంట్లో, ఆ సామాన్లలో స్థిరనివాసం ఏర్పరచుకుని రాత్రిపూట జంయ్ మంటూ కసితీరా దాడిచేసే దోమలమధ్య కీటకంలో కీటకంలా కాలక్షేపం చేస్తున్న రామనాధం నెలకి ఎనభై రూపాయలు సంపాదిస్తున్నాడు. వయసు వాలిపోయి శక్తి ఉడిగిపోయినా ఆర్జించక తప్పని పరిస్థితుల్లో ఉన్నాడతను. ఎంతో అనువుగా, సదుపాయంగా ఉన్నదానిలో ఉన్నంతగా సంసారం గడిపే ఇల్లాలు—ఎంతో పదునుగా వెళ్ళాల్సిన ఈ పెద్ద వయస్సులో రామనాధాన్ని, దిగులుతో పచ్చికుండలాంటి జీవితం ఫళ్ళుమన్న వేదనతో, భారంగా బ్రతుకు వెళ్ళబోసే పెద్దకూతురు నర్సమ్మకు నన్న చెప్పి—అలాగూ అనటానికి వీల్లేదు, గొంతులో ప్రాణం కొట్టుమిట్లాడుతున్నప్పుడు కూతుర్ని భర్తకి అప్పజెప్పాలో భర్తని కూతురుకి అప్పజెప్పాలో తోచక ఇద్దరికేసీ చూసి కన్నీరు కార్చి—ప్రాణం వదిలింది. ఇద్దరు కూతుళ్ళనీ దగ్గరగా పొదివి పట్టుకుని 'పిల్లల గురించి దిగులుపడకు. నా గురించి దిగులుపడకు' అన్నాడు గద్గదస్వరంతో. గొంతుక పూడుకపోయినా పెగుల్చుకుని ఆ నాలుగు ముక్కలూ అనగలిగాడు. కూతుళ్ళిద్దరూ వెంబడే పడిపోయారు బావురుమన్నారు.

పెద్దకూతురు చిన్న కూతురుతో 'నా రాత మంచిదికాదు ఇందిరమ్మా. నే నెక్కడుంటే అక్కడే పెద్దమ్మ అడుగిడుతూంది. ఈ ఇంటికి రాకపోయినా అమ్మ బ్రతికేదేమో!" అని అంటుంటే విన్నాడు రామనాధం. "ఎంతమాటన్నావే తల్లీ! గుండెలు కోసేమాటన్నావు. అలా ఎవరైనా అనుకుంటే వాళ్ళు పుచ్చిపోతారు. కుళ్ళిపోతారు. దిక్కులేని చావు చస్తారు" అంటూ ఆవేశంగా నివ్వెరపోయిన కూతుర్ని

గుండెలకు హత్తుకుని ఏడ్చాడు. భార్య పోయి నప్పుడు కూడా ఏడవనంతగా ఏడ్చాడు.

దిక్కులేని పుచ్చుకుక్క చలికి వణుకుతూ దగ్గ రగా ముడుచుకుపోతూ మూలుగుతూ మెల్లగా వార ఏడుకుంది.

జల్లు పెద్దదయింది.

రామనాథం దుప్పటి తలమీదికి లాక్కున్నా ఒంటికి తడి తగుల్తూనే ఉంది దుప్పటి తడిసి. లేచి గోడకి దగ్గరగా మంచం లాక్కున్నాడు.

నర్సమ్మకి నిద్ర తేలిపోయింది. ఎప్పుడు తెల్ల వారుతుందా భగవంతుడా అని ఎదురుచూస్తూంది. "ఇప్పుడేగా పక్క ఇంట్లో గడియారం పదకొండు కొట్టింది. ఎదురింటి మేడగదిలో దీపాలు ఇంకా వెలుగుతూనేఉన్నాయి. ఎదురింటివాళ్ళమ్మాయి పెద్ద చదువు చదువుతూంది. రోజూ కాలేజీకి వెళ్తుంది. రాత్రిళ్లు చాలాసేపటికివరకూ చదువుతూనే ఉంటుంది. తెల్లవారురూమున తనకంటె ముందుగా లేస్తుంది. అయినా అంత పెద్ద చదువులు చదువు కుంటే ఎవరు పెళ్లి చేసుకుంటారు? అంతకంటే పెద్ద చదువులు చదువుకున్నవాళ్ళు రావాలి. అంటే ఎంతో ఉన్నవాళ్ళు రావాలి. పెద్ద సంబంధాలు, పెద్ద కట్నాలు పొయ్యకుండా వస్తాయా? ఆడ పిల్లలకి ఇంతింత డబ్బుపోసి చదువులు చెప్పించ టమే కాకుండా కట్నాలు కూడా ఇవ్వక తప్పకపోతే కష్టంకదూ. ఎదురింటాయనకు నలుగురు ఆడ పిల్లలున్నారు. నలుగురు మొగపిల్లలున్నారు. నలుగురు మొగపిల్లలూ పెద్ద చదువులు చదువు కుని పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు. నలుగు రాడ పిల్లలూ పెద్ద చదువులు చదువుకున్నారు. మొగ పిల్లల్లో ఇద్దరికి, ఆడపిల్లల్లో ఇద్దరికీ పెళ్లి ళ్లయాయి. ఆయనకు ఇంత డబ్బు ఎక్కడిదో! పెద్దాళ్ళు గడించిఉంటారు. ఆయనకీ పెద్ద జీతమే వస్తుంది. అంత డబ్బున్నా,—అనకూడదుగాని— అంతా బతికేఉన్నా వాళ్ళల్లో వాళ్లకి కష్టా లున్నాయి. మనసులు కలవక ఒకళ్లమీద ఒకళ్లకి అసూయలూ, అనుమానా లున్నాయని ఆ పిల్లల మాటల్లోంచి తను అర్థం చేసుకుంది. ఆ పిల్లలు అంత చదువులు చదువుకున్నా తనతో చాలా విష యాలు దాపరికంలేకుండా చెబుతూనే ఉంటారు. చెప్పకూడనివి కూడా చెబుతూంటారు. తన పెద్ద న్నయ్యకు ఒదినమీద అనుమానంట. అస్తమానమూ సాధిస్తూంటాట్ట. అప్పుడప్పుడు గదిలోపెట్టి స్పృహ తప్పిపోయేలా కొడుతూంటాట్ట. అందుకని ఆవిడ ఎప్పుడూ గది విడిచి ఇవతలికి రాదుట. కనీసం కిటి కీల దగ్గరైనా నిలబడి బయట ప్రపంచాన్ని చూడ టానికి వీల్లేదుట. ఆ అమ్మాయి తాలూకు పుట్టింటి వాళ్ళు అప్పుడప్పు డొచ్చి గోల పెడతారుట! ఇక రెండో అన్నయ్య వెధు తిరుగుళ్ళు తిరుగుతాడుట! రాత్రిళ్లు చాలా పొద్దుపోయేవరకూ ఇంటికి రాడుట. తల్లీ, దండ్రీ, పెళ్లాం ఎన్నోవిధాల చెప్పి చూశారుట. అతగాడికి రెండు సంసారా లున్నా యని చాలామంది చెప్పుకుంటూంటారు. ఎంత చదువులు చదివినా ఆడదానికి ఏడుపు తప్పదు. ఏడుస్తూ జీవించటం ఎవరికైనా తప్పనిసరే అనే నిర్ధారణకు వచ్చేసింది నర్సమ్మ. ఆడదానికి ఏవి ధంగా చూసినా ఎప్పుడో ఒకప్పుడు ఏడుపు తప్ప దని స్వానుభవంలో నర్సమ్మ తెల్సుకుంది. కనుక తాను చదువుకుని ఉంటే కష్టాలు తప్పేవి అను కోవటం శుద్ధ తెలివి తక్కువ అని అనుకొంది. తన కడుపున ఓ నలుసు పుట్టి ఉంటే ఈ జీవితం ఇంకోవిధంగానైనా నడిచేది. కష్టపడినా నష్ట పడినా ఫలితం ఏనాడో ఓనాడు ఉండకపోదు. తన ఆశలన్నీ ఒకవైపుకు కేంద్రీకృతంచేసి బ్రతికేది. ఈ పెద్దమ్మకు, ఈ దురదృష్టం జీవికి జీవితంలో ఆపాటి వెలుగు కూడా ఎందుకుంటుంది?

రామనాథం "ఇక్కడ కూడా పడుకోనిచ్చేట్టు లేదు పాడు వాన" అని గొణుక్కోవటంతో నర్సమ్మ ఆలోచనలన్నీ చెదిరిపోయాయి. దుప్పటి ఒంటికి తడిగా తగుల్తున్న సంగతి కూడా అప్పుడే తెలిసిం దామెకు.

రామనాథం మంచంమీంచి లేచి గత్యంతరంలేక నిస్సహాయంగా గోడకి అంటుకుపోయి నిలబడి ఉన్నాడు. నర్సమ్మ దుప్పటి ముఖం మీంచి తొల గించి చూసేసరికి.

జాలితో కడుపు కోసుకుపోయిం దామెకు.

ఆకాశాన్ని మెరుపు తళుక్కుమని చీల్చింది.

'ఈ కుటుంబాన్ని ఎవరి దృష్టిలోంచి పరిశీ లించినా సంతుష్టి అనేది ఏ కోణంలోనూ కన బడటంలేదు' అనిపించింది నర్సమ్మకు. లేవాలను కుంది గాని ఏదో ఆలోచన వచ్చి ఆగిపోయింది. ఈ పాడు వాన తగ్గితే బాగుండును! తగ్గే సూచనలు మాత్రం లేవు. బయట రోడ్డుమీద నీళ్లను చిందగొడుతూ ఉండీ ఉండి ఓ సైకిలురిక్షా, గుర్రబ్బండీ వెళ్తున్న చప్పుడు వినిపిస్తోంది.

రామనాథం గోడవార అల్లా నిలబడే ఉన్నాడు.

లోపల గదిలో చిన్న దంపతు లిద్దరూ ఉన్నారు. మెలుకువగానే ఉన్నారేమో....ఉన్న జాగా కొద్ది. అందులో ఇంతమంది ఇముడాలి. పగ లయితే ఎలాగు తిప్పలు పడతాం. పనులు వంక బెట్టుకొని భావి దగ్గరో, రుబ్బురోలు దగ్గరో కొంత కాలక్షేపం చెయ్యవచ్చు. ఇరుగింటికీ పొరు గింటికీ వెళ్లి వాళ్లని కదిపి మాటల్తో కొంత పొద్దు గడపొచ్చు. రాత్రిళ్ళు ఎట్లా చావటం?" అనుకుంది నర్సమ్మ.

అంతలోనే 'అయ్యోరాత! నేనేనా ఈమాట అనుకోవాల్సింది. ఆ ఆనందం ఆ సుఖం ఎంతవారికి దక్కేను" అనిపించి మనసులోనే లెంపలు వేసు కుంది.

తండ్రి మీద చెయ్యివేసి "అయ్యో! తడిసి పోతున్నావమ్మా" అంటూ కుదిపాడు.

నర్సమ్మ లేవక తప్పలేదు. అప్పుడే మెలుకువ వచ్చినట్టుగా లేచి కూర్చుంది.

నర్సమ్మ కూడా లేచివెళ్లి గోడవార పొడిగా ఉన్న చోట నిలబడక తప్పలేదు.

వసారాపూర్తిగా తడిసిపోయి చితపతలాడుతోంది. ఎదురింటి మేడమీద దీపం వెలుగుతూనే ఉంది.

గదిలోంచి, పెరటివైపు కిటికీ రెక్కలు తెరి చిన చప్పుడు. ఆ వెనకనే 'గాదిలో పడుకున్నట్టుంది గాని గదిలో పడుకున్నట్టు లేదు. ఎక్కడపడితే అక్కడ వెధవ సామాన్లు, మోకాలుచిప్ప పగిలింది'

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పసువులు, మను ష్యులయొక్క ఆచూకి, దొంగిలింపగిన సొమ్ము, పీడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబువ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,

10వ లైను, అరండెల్ పేట, గుంటూరు2.

ప్రిన్స్ ప్యాకెట్ రేడియో

సిగరెట్ కేసుకంటే చిన్నది. తేలికైనది. సులభ ముగా ప్యాకెట్‌లో ఉంచుకోవచ్చు. పొదుపైనది. ఎలెక్ట్రిసిటీ లేక బ్యాటరీ అవసరంలేదు



శ్రావ్యమైన నాదము వినిపిస్తుంది. ప్రపం చంలో ప్రతిస్టేషను స్థానికముగా వినవచ్చును. సులభముగా ఉంచు కొనుటకు అనువైనది. అందమైనది. ధర రు. 30/– స్పెషల్ నెం. – D – 151– రు. 40/– వి. పి. పి. చార్జీలు రు. 3–50 అదనం. తోలుకేసు రు. 5/– లైసెన్సు ఫీజు అదనం. పత్వర సప్లయికి రు. 10/– అడ్వాన్సు గా పంపండి. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

Tagore Vigyan Mandir (N R.)
Halka No. 13. ALIGARH

ఐటెక్స

(కాటుక)

శాస్త్రీయంగా తయారైనది

అరవింద్ బింది కుంకుమ చాదు

6 ఆకర్షణీయమైన రంగులలో లభించుచున్నవి

అరవింద్ లేబరేటరీస్

పి. బి. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకూ హైదరాబాదుకూ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:

ప్రగతి ఏజెన్సీస్,

పులిపాటివారి వీధి, విజయవాడ-1.

అన్నీ అల్లుడిగారి నిమగ్నదిలతో కూడిన కంఠం వినిపించాయి.

మళ్ళీ అదే కంఠం తన్మయంతో "ఎంత హాయి ఈ రేయి .... వానరేయి...."అంటూ పాటగా పాడటమూ వినిపించింది.

సర్వమ్మ అంత స్పష్టంగానూ ఆ మాటలు విన్న తర్వాత ఎప్పుడో చదివిన ఏో నవలలోని ఏో వాక్యం జ్ఞాపకం వచ్చి వల్లించుకొంది 'ఈ భూమి బద్దలై పోయినా బాగుండును' అని. ఆ నిముషంలో తండ్రి దగ్గర ఎలా ప్రవర్తించాలో తెలియక తికమక పడుతూంటే .... అదృష్టవశాత్తు .... ముక్కులు తిరిపెట్టినట్టుగా అయి ఒళ్ళంతా కదిలిపోయేటట్టుగా తుమ్ము వచ్చింది. ఆ వరసనే అయిదారు సార్లు తీవ్రంగా, ఆ వాన చప్పుడ్ని అందులోనూ రేకులమీద చేసే దడదడని సంగీతం మించి లోపలికి వినబడేలా తుమ్మేసింది.

రామనాథం భయం భయంగా గది తలుపు వైపు చూశాడు ఆమె తుమ్మినప్పుడల్లా. ఫర్వాలేదు తలుపు తెరుచుకోలేదు.

ఆ సమయంలో రామనాథం ఎంత అవస్థ పడుతున్నాడో సర్వమ్మకు తెలుసు.

తండ్రి ఏమనగలడు ? ఆ చిన్నదాని ఆనందం గురించి ఈ దురదృష్టజీవి దగ్గర ఏమని వ్యాఖ్యానించగలడు ? భార్యదగ్గర అయితే "మన అల్లుడు మరీ కుర్రతనపు వేషాలు వేస్తున్నాడు" అనో, 'మన అమ్మాయి అయినా అతగాడ్ని కాస్త మందలించకూడదా' అనో ఏదో ఒక వ్యాఖ్య చేసేవాడు.

ఈ సుహాకి పదహారు రూపాయలు తీస్తున్నాడు.

మరో ఇల్లు చూడాలి అంటే కనీసం ఇరవై ఐదు మాటేగాని తక్కువలో దొరకటం అసంభవం !

తన జీతం అన్నీ కలుపుకుని ఎనభై రూపాయులు.

తనకేటి శక్తి ఉన్నన్నాళ్ళే ఈ రాబడి! ఆ తర్వాత? భగవంతుడి ఇచ్ఛ ! ఈ సర్వమ్మని ... దిక్కులేనిదాన్ని ఎవరు చూస్తారు ? "మన దేశంలో ఆడవాళ్ళు ఎప్పుడూ ఎల్లప్పుడూ మొగవాళ్ళమీద, వాళ్ళ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి జీవిస్తుంటారు" అని ఎవరో ఆరంభించిన ఉపన్యాసం జ్ఞాపకం వచ్చింది. ఆమాట అక్షరాలా నిజం అనిపించింది రామనాథానికి. ఈ గడ్డు రోజుల్లో మనిషికి మనిషి బరువై పోయింది. అలికి అన్నం పెట్టటం ఊరికి ఉపకారంలా ఉంది.

గాలి విసురుకి జల్లు మీదికి కొట్టింది.

మెరుపు మెరిసినప్పుడల్లా అల్లుడు లోపల్నుంచి ఆనందాతిశయంతో, భావోద్వేగంతో ఈలలూ, పాటలూ హెచ్చు స్థాయిలో పాడుతున్నాడు.

సర్వమ్మ రామనాథం అలాగే మౌనంగా గోడకి అంటిపెట్టుకుని నిలబడిఉన్నారు.

వాన ఉధృతం హెచ్చింది.

పక్క బట్టలు పూర్తిగా తడిసిపోయాయి.

పెరటివైపు తలుపు తెరుచుకున్న శబ్దం ! కాస్త విరామం తర్వాత అల్లుడు సన్నగా ఈలపాట పాడుకుంటూ రెండు చేతుల్తోనూ గొడుగు జాగ్రత్తగా పట్టుకుని బైటికి వచ్చాడు. అల్లుడు తమ వైపుగా రావటం సర్వమ్మ రామనాథం ఇద్దరూ చూశారు.

చీకట్లో చినుకులు

ఇద్దరూ బిక్కచచ్చిపోయారు. కొయ్యబారి పోయారు.

గాలి ఒక్క విసురు విసిరింది. అల్లుడి బుజం మీద గొడుగు వెనక్కి తిరగబడిచేతిలోంచి జారి పోయింది.

అల్లుడు హడావుడిగా ఇటు తిరిగాడు. గొడుగు దొర్లుకుంటూ .... దొర్లుకుంటూ .... పంచలోకి వచ్చి మంచానికి తగిలి ఆగిపోయింది .... ఖరీదయిన ఇనపకమ్మీ .... రంగు రంగుల గొడుగు ......

అల్లుడు అడుగు ముందుకువేసి హఠాత్తుగా నిలబడిపోయి భయంతో ఉక్కిరిబిక్కిరి అయి గొంతు పెగుల్చుకొని 'దొంగలు—దొంగలు' అంటూ అరిచి అక్కడే చతికిలబడిపోయాడు.

ఇద్దరు కాఫీహోటల్లో కలుసుకున్నారు. అందులో ఒకాయనకు చాలా ఆలస్యంగా ఇంటికి వెళ్ళే అలవాటుంది.

"ఏమండీ! మీరు ఇలా ఆలస్యంగా ఇంటికి వెళ్తే మీ భార్య ఏమీ అనుకోదూ?" రెండో వ్యక్తి అడిగాడు.

"ఇంకా నాకు పెళ్ళి కాలేదండి."

"ఏమిటీ! మీకు పెళ్ళి కాలేదూ? మరిలా ఇంటికి వెళ్ళకుండా ఆలస్యం దేనికీ" రెండో ఆయన బోలెడంత ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

నాగయ్య (నాయుడుపేట)

ఆ అరుపుల్తో ముందుగా లోపల్నుంచి వీధి తలుపు తీసి ఇందిరమ్మ భయంతో ఇవతలికి వచ్చింది చేతిలో దీపంతో.

రామనాథం అల్లుడ్ని వీపు చరిచి గుండెలు రాస్తున్నాడు.

కళ్ళు మూసుకునే 'దొంగలు .... దొంగలు' అంటూ గొణుగుతున్నాడు అల్లుడు.

సర్వమ్మ కృంగిపోయి వెల్లెమ్మను చూసి నీడలోకి తప్పుకుంది.

"ఏమిటి నాన్నా ఏమయింది" అంటూ దగ్గరకు చేరింది ఇందిరమ్మ.

చుట్టుపక్కల ఇళ్ళవాళ్ళంతా లేచారు. దీపాలన్నీ వెలిగాయి. మెట్లమీంచి, కాంపౌండు గోడలమీంచి, రోడ్డుమీంచి ఆడవాళ్ళు, మొగవాళ్ళు, పిల్లలు గందరగోళంగా ప్రశ్నలవర్షం కురిపించారు.

సన్నగా తుప్పర ఇంకా పడుతూనే ఉంది.

ఆకాశం ఉండీ ఉండీ ఇంకా కురుస్తూనే ఉంది.

ప్రశ్నలు వర్షంలా కురుస్తూనే ఉన్నాయి.

రామనాథం ఏటుకు ఒక్క ప్రశ్నకూ జవాబు చెప్పటంలేదు.

అల్లుడికింకా బాగా స్పృహ రాలేదు. భయంతో సళ్ళిచ్చిన నరాలన్నీ బలం పుంజుకోలేదు. అంతవరకు కొయ్యబారిన కాళ్ళు మెటుకు కాస్త దగ్గరగా లాక్కున్నాడు.

"హమ్మయ్య !" అనుకుంది ఇందిరమ్మ.

రామనాథం నూపిరి తేలిగ్గా విడిచాడు.

ఎవరినోట విన్నా ....దొంగలు .... దొంగతనాలు .... దొంగతనాల్లో రకాలు. దొంగల్ని పట్టటంలో ఉపాయాలు .... పట్టిన దొంగచేత నిజం చెప్పించటంలో నేర్పు .... గురించి కొందరు మాట్లాడుకుంటుంటే .... పేటలో దొంగతనాలు అప్పుడే ఆరంభమయినట్టు, విరివిగా సాగుతున్నట్టు ఒకళ్ళని ఒకళ్ళు హెచ్చరించుకుంటున్నారు మరికొంతమంది. అప్పటికప్పుడు గస్తీ సంఘాలు ఏర్పాటయిపోయాయి అధ్యక్షులూ, కార్యదర్శులూ ఏర్పాటయిపోయారు. ఏ దురాగతం అయినా ఆదిలోనే అంతం చెయ్యాలనే నిర్ణయానికి వచ్చారంతాను.

వాన తగ్గింది. ఆకాశం తెరిపిచ్చింది.

అల్లుడికి పూర్తిగా స్పృహ వచ్చిం తర్వాత లోపలికి పోయి ముసుగుదన్ని మంచానికి కర్చుకుపోయాడు సిగ్గుతో .... అవమానంతో ....

అక్కడికి చేరినవాళ్ళలో కొంతమంది పాయిధులై మరీ వచ్చారు. దొడ్డంతా గాలించటం మొదలెట్టారు. ఈగదూరే సందు కనిపించినా కర్రతో పొడిచారు. గోడచాటు, మొక్కచాటు భావి చాటున, స్నానాల గదిలో గాలించేస్తున్నారు.

ఇంతలో ఒకవైపునించి 'దొరికాడు దొరికాడు' అన్న కేకలూ, కేకల్ని అనుసరించి దభీమని కర్రతో బాదిన చప్పుడూ విన్నవాళ్ళ గుండెలన్నీ గొంతులోకొచ్చి ఉక్కిరి బిక్కిరి చేశాయి. కొందరు కాళ్ళు దడదడలాడి చతికిల బడిపోయారు. ఆడాళ్ళు గప్పున ఇంట్లోకిదూరి తలుపులు బిడాయించేశారు. కుర్రకారు అరుపువినటం ఆలస్యం గోడమీంచి గంతేశారు పెరట్లోకి. బావిపక్కన మొట్ట తామర గుబురులోంచి ఏనుగులాంటి చూలిపంది గురగురమంటూ బురదని చిందగొట్టుకుంటూ ఇవతలికి రావటంతో అక్కడున్నవాళ్ళంతా గుండెలు కుదుటపర్చుకుని ఏో నిముషం ఆలస్యంగా నగలబడ్డారు.

అంతకుముందే కొందరు సైకిళ్ళమీద నాలుగు రోడ్లకీ పరుగెత్తారు దొంగలకోసరం.

అలావెళ్ళినవాళ్ళంతా రోడ్డుమీద పోతూన్న వాళ్ళందర్ని నిలేసి లక్ష ప్రశ్నలువేసిగాని వదలటంలేదు.

రామనాథం గారింట్లో దొంగలు పడ్డారని ఆపేట పేటంతా ఆ విధంగా తెలిసిపోయింది.

ఈ హడావుడిలో, గందరగోళంలో తెల్లవారి పోయింది.

తెల్లవారుతూంది అనగానే అల్లుడుమూతి బిగించుకుని ఎవరి ముఖం చూడకుండా ఎవరికీ తన ముఖం చూపించకుండా కాఫీ అయినా ముట్టకుండా చెప్పనైనా చెప్పకుండా, ఇందిరమ్మ ప్రతిమాలు

తున్నట్టుగా, ప్రోత్సాహపడుతున్నట్టుగా, గుండెలు కరిగించేలా గుమ్మం పాదిగట నిలబడి చూసే చూపుల్నిసయితం ఖాతరు చెయ్యకుండా ఆమడకో అంగవొప్పున వేసుకుంటూ నిష్క్రమించాడు.

తెల్లవారగానే పంచలో ముఖం కడుక్కుండా మని బయటికివచ్చిన రామనాథాన్ని ఇరుగూ పొరుగూ కుర్రకారువాళ్ళంతా చుట్టేశారు. బజార్లో పాత పుస్తకాల దుకాణాల్లో రోజుకి అణాచొప్పున అద్దెకిఇచ్చే శనసాహిత్యమంతా పుక్కిలించి దిశమింగి జీర్ణంచేసుకుని ప్రయోగాత్మకంగా తమ శక్తియుక్తులు ప్రదర్శించాలని కుతూహలపడే యువకులు అందులో చాలామంది వున్నారు.

అల్లాంటి వాళ్ళల్లో ఒకాయన "రాత్రి దొంగలు పడ్డారట గదండీ.. మీరు చూశారా దొంగల్ని ?" అని ఆరంభించారు.

"లేదండీ" అన్నాడు రామనాథం క్లుప్తంగా.

"మీ అల్లుడుగారు ఒక్కరే చూశారా ?"

అవునన్నట్టుగా రామనాథం తల ఊపాడు. సాధ్యమైనంతవరకూ అబద్ధం ఆడటం ఇష్టంలేక తప్పించుకుందుకు చూస్తున్న రామనాథాన్ని అక్కడ చేరినవాళ్ళు కుతూహలంకొద్దీ వేసే ప్రశ్నలు ఇరకాటంలో పెడుతున్నాయి.

ఆఖరికి అంట్లుతోమే అచ్చమ్మకూడా పెరట్లో సర్వమ్మని పిలిచి ఆరాలడుగుతోంది.

అబద్ధం ఆడటమంటే కొంతమందికి ఒక్కొక్కప్పుడు వినుగ్గానూ, చిరాగ్గానూ, ఇబ్బందిగానూ ఉంటుంది. రామనాథం సర్వమ్మలు అలాంటివాళ్ళ కోవకు చెందుతారు.

అవతలవాళ్ళు ఎన్ని ప్రశ్నలువేసినా వాళ్ళతో మాట్లాడి జవాబుచెప్పుకోవాలితప్ప రామనాథం సర్వమ్మలు నోరు తెరవటంలేదు.

"ఇంతఅల్లరి జగం జరగటానికి కారణం ఏమిటి ?" అని ఆలోచిస్తున్నాడు రామనాథం.

ఇందిరమ్మకు అంతా అయోమయంగా వుంది. ఆమెకు కొంత అనుమానంకూడా లేకపోలేదు. ఎందుకంటే రాత్రి ఆరుబయట తండ్రి అక్కగారూ పడుతున్న అవస్థంతా ఆమె గమనిస్తూనేవుంది. బాధపడుతూనేవుంది. నిజం చెప్పాలంటే ధ్యానంతా ఆరుబయటే వుంది. ఆమె పరాగ్గా వుండని భర్త ఒకటి ఒకటి రెండుసార్లు వినుకున్నాడుకూడా. తలుపు తీసి వాళ్ళను లోపలకు పిలుద్దామా అంటే భర్త అప్పటికప్పుడు ధూము ధూములు చేసి ఆ అర్ధరాత్రి పూట వెళ్ళిపోతాడేమో నసే భయం. బయట వానకి తడిసి అక్కయ్యా తుమ్మటం ఆమె వింది. మంచాలు బరబరా నప్పుడు చేసుకుంటూ వాన లోంచి పంచలోకి లాగటమూ ఆమె విన్నది. వాన వస్తే పంచలో నిలబడే ఆస్కారం కూడా ఉండదని ఆమెకు తెలుసు. ఆ అర్ధరాత్రి వానలో, ఈదురు గాలిలో, బురదలో చలిలో తండ్రి, అక్కయ్య నిస్సహాయులై గోడకి అంటిపెట్టుకుని నిలబడి ఉంటారనీ ఆమెకు తెలుసు. తెలిసినా భర్తని ఎదిరించలేదు. భర్త ఇష్టానికి వ్యతిరేకంగా వెళ్ళలేదు. భర్త భయంతో వేసిన కేకకు వీధి తలుపు తీసినప్పుడు నీడలో గోడవార సర్వమ్మ తను వూహించినట్టుగానే నిలబడి ఉండటంతో పరిస్థితి అంతా అర్థమయింది. తన భర్త చీకట్లో నిలబడ్డ పీళ్ళనే చూసి దొంగలనుకోలేదు గదా ?' జరిగిందేమిటని తండ్రిని ఎలా అడుగుతుంది ? ఏమని అడిగినా "తెలిసినా మిమ్మల్ని అవస్థ పెట్టాను" అని ఒప్పుకున్నట్లవుతుంది.

అంతవరకూ ఆ యింట్లో ఉన్న ముగ్గురికీ తప్పించి అసలు విషయం ఎవరికీ తెలియలేదు.

అది కాస్తా బయటపడింది.

ఓ కుర్ర డిటెక్టివ్ పంచ అమూలు నించి ఈమూల కంటా పచారుచేసి ప్రశ్నలు బాణాల్లా వదలటం మొదలెట్టాడు.

"అయితే రామనాథంగారూ రాత్రి మీరంతా ఇంట్లోనే పడుకున్నారా ?"

రామనాథం జవాబు చెప్పలేదు. ఇంతలో మరొకతను "లేదండీ ఎవరో ఇద్దరు ఈ పంచలో పడుకోవటం నేను చూశాను" అని జవాబు చెప్పారు.

ఓ పెద్దమనిషి హోటల్లో గొడుగు మరిచిపోయి ఆ మరునాడు వెళ్ళాడు. హోటలు పెద్ద మనిషిని అడిగాడు. "అయ్యా! మీ గొడుగు తెలీదుకాని ఎవరో తమ టోపీని మరిచిపోయారు. అది ఇస్తాం. కావాలా?" అన్నాడు. సరే అదే ఇయ్యి" అంటూ వెళ్ళిపోయాడా పెద్ద మనిషి.

ఆర్. శాస్త్రి (కలకత్తా)

"బయట ఎవరు పడుకున్నారు ?"

"ఏమిటయ్యా మీ ప్రశ్నలు. ఎవరు పడుకుంటారు. రామనాథగారూ పెద్దమ్మాయీ పడుకుని ఉంటారు." అంత పెద్దవాడ్ని పట్టుకుని ఇంత చిన్నవాడు అలా ప్రశ్నించటం పెద్దరికాన్ని చిన్నరికం చిన్నబుచ్చుతుందనే కోపం ఆ కంఠంలో ధ్వనించింది. అయితే ప్రశ్నించినవాడికి కావల్సిన సమాధానం మటుకు లభించింది. ఇక ఆట్టే సేపు విచారణ చెయ్యటం భావ్యం కాదనుకొన్నాడు యువకుడు.

"ఈ పంచలోకి బాగా జల్లు కొట్టి ఉండాలే ?" అని ప్రశ్నించాడు.

"ఆ విషయం అడిగేదేమిటి చూస్తే తెలియటంలా. నేలంతా రొచ్చుగా కన్పిస్తుంటే" అన్నారింకొకరు.

"అటువంటప్పుడు ఈ పంచలో జల్లు కొడుతూంటే రామనాథంగారూ వారి పెద్దమ్మాయీ ఎలా నిద్రపోయారూ అని?" అన్నాడు బాంబు పేలినట్లుగా. అతని పరిశోధన ఆఖరి ఘట్టంలో పడిందిగాని ఆపైని సాగలేదు.

అతను వేసిన ఆఖరు ప్రశ్నకు అందరి బుర్రలూ పనిచెయ్యటం మొదలెట్టాయి. అందరి ఆలోచనలూ ఆ కుర్ర డిటెక్టివ్ ఆలోచన ధోరణిని అనుసరించాయి. "వాళ్ళు వానలో తడుస్తూ మెలుకువగా ఉన్నప్పుడు అటువైపుగా వచ్చిన అల్లుడికి కనిపించిన దొంగలు వాళ్ళ కెందుకు కనిపించలేదు?" అని ఆలోచించినవాళ్ళు కొంతమంది.

"ఒకవేళ వానలో తండ్రి, అప్పగారూ తడుస్తుంటే వాళ్ళ సంగతే పట్టించుకోకుండా ఆ కూతురూ, అల్లుడూ ఎలా ఉండగలిగారూ ! వాళ్ళ మనసెలా ఒప్పింది ?" అనికొందరు ఆలోచించారు. వాళ్ళ ఆలోచనలు ఇంకా లోతుగా అంటే రామనాథం దారిద్ర్యం వరకూ పోకుండానే రామనాథం అందర్నీ తప్పించుకుని లోపలికి వెళ్ళిపోవటంతో కుర్రాళ్ళంతా రకరకాలుగా వ్యాఖ్యానించుకుంటూ అక్కడ్నించి వెళ్ళిపోక తప్పలేదు.

వాళ్ళంతా వెళ్ళిపోయినా ఇంకా తనచుట్టూ ఉన్నట్టు తనని ప్రశ్నలతో ముంచెత్తుతున్నట్టు మెదడంతా గజిబిజి అయిపోయింది రామనాథానికి.

రాత్రంతా వానలో తడిసి జాగారంచేసిన రామనాథం కళ్ళు అవమానంతో మండుతున్నాయి.

ఎంతమంది ఎన్ని రకాలుగా వ్యాఖ్యానించినా ఎంతసేపూ వాళ్ళ జరిగిందాల్లో హాస్యాన్ని మాత్రమే స్వీకరించ గలిగారు గాని సత్యానికి సన్నిహితంగా, సర్వమ్మ ఆలోచించినట్టు, రామనాథం ఆలోచించినట్టు, ఇందిరమ్మ ఆలోచించినట్టు "ఇంత అల్లరికి ఆగానికీ కారణం ఏమిటి ?" అని ఎంతమంది ఆలోచించగలరు ?

కొందరనుకున్నట్టు అల్లుడిదే తప్పనిగాని ఇందిరమ్మది తప్పనిగాని రామనాథం ఒక్కనాటికీ అనుకోడు. 'ఏదో కుర్రతనపు చేష్టలు' అని అనుకుంటాడేమో. అదైనా మనసా తప్పించి వాచా పొరబాటునైనా అనుకోడు. అతడిది తండ్రి మనస్సు.

కొందరనుకున్నట్టు ఇందిరమ్మదే తప్పయితే, అల్లుడిదే తప్పయితే 'ఇంతకంటే పెద్ద ఇల్లు తీసుకోకూడదూ' అని వ్యాఖ్యానింపబడ్డ రామనాథానిదే తప్పయితే .... నీళ్ళు పోసుకునే నెపంతో తడికె గట్టిగా బిగించి చన్నీళ్ళను ముఖంమీద గుమ్మరించుకుని చన్నీళ్ళతో కన్నీళ్ళను చేర్చి ఇందిరమ్మ, పొయ్యిముందు పొగలో సెగలో కూర్చుని చూసేవారికి కళ్ళు మంటయుందీ, కడుపు మంటయుందీ తెలియని విధంగా సర్వమ్మ, చెమర్చిన కళ్ళను తువ్వాలుతో ముఖం తుడుచుకుంటున్నట్టుగా మాటిమాటికీ అద్దుకొని రామనాథం గుండెలు బరువు చేసుకోవాల్సిన అవసరం ఏమిటి ?

ఆ తర్వాత రామనాథం అంతకంటే ఎక్కువ అద్దెతో, ఎక్కువ గదులతో ఉన్న ఇంట్లోకి మారినా, సిండా మునిగినవారికి చలేమిటన్నట్టుగా రెట్టింపు భారానికి మెడ వంచినా, ఇందిరమ్మ ఉన్న ఆ నెలరోజుల్లోనూ అల్లుడు మటుకు మళ్ళీ గుమ్మం తొక్కలేదు. ★